www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 8 ఆగస్టు 2024



స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న, కుటుంబ సంవత్సరాదాయం రూ.3,50,000 లోపు ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. 08-12-2024న పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 05వ తేదీ నుంచి స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు 06-09-2024, పరీక్ష రుసుముకు 10-09- 2024 చివరి తేదీలని తెలిపారు. వివరాల కోసం వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో చూడాలని తెలిపారు.

పెద్దాపురంలో సమస్యల తిష్ట

- అధ్వానంగా డ్రెయినేజీలు
- శిథిలావస్థలో తాగునీటి ట్యాంక్
- రహదారులు లేక అవస్థలు

ప్రజాశక్తి-గోపాలపురం

పెద్దాపురం గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. పెద్దాపురం నుంచి భీమోలు వరకు లింకు రోడ్డు అధ్వానంగా ఉంది. 5.5 కిలోమీటర్ల ఈ రోడ్డు మెటల్ రోడ్డు రాళ్లు పైకి లేచి పోవడంతో, పెద్ద పెద్ద గోతులతో నిండిపోయింది. పెద్దాపురం, వేలచింతలగూడెం చిట్యాల, భీమోలు రెవెన్యూ పరిధిలోని వందలాది పంట పొలాలకు రైతులు వెళ్లేందుకు ఈ రోడ్డే రైతులకు మార్గం. 2016 టిడిపి ప్రభుత్వంలో అప్పటి ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ద్వారా సుమారు రూ.20 లక్షల నిధులతో మెటల్ రోడ్డు వేసినట్టు తెలిపారు. 2018-19లో బిటి రోడ్డు వేసేందుకు రూ.2.5 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచారు. కానీ అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులు నిలుపుదల చేశారు. అప్పటినుంచి నేటి వరకు ఈ రోడ్డు ఊసే లేదని తెలిపారు. దీంతో ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేసేవారు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. భీమోలు గ్రామానికి వెళ్లాలి అంటే చుట్టూ తిరిగి 13 కిలోమీటర్లు ప్రయాణించవలసి వస్తోందని వాపోయారు. 2018లో అప్పటి ఎంపీ మురళీమోహన్ గ్రామస్తుల కోరిక మేరకు రూ.20 లక్షలతో ఫంక్షన్ హాలు నిర్మించారు. పైఅంతస్తు వేయాల్సి ఉండగా అసంపూర్తిగా పనులు నిలిచిపోయాయి. దీంతో ఫంక్షన్ హాలు ప్రారంభం కాకవపోడంతో నిరుపయోగంగానే మారింది.



శిథిలావస్థలో తాగునీటి ట్యాంక్

గ్రామంలోని కొత్తపేట, పాతపే మధ్య వాగు వెంబడి ఉదతంగా ప్రవహిస్తుంది. రాకపోకలకు కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కోరారు. గతంలో నిర్మించిన చిన్నపాటి కల్వర్టుతో అవస్థలు పడుతున్నామని తెలిపారు.

వేధిస్తున్న డ్రైనేజీ సమస్య

పెద్దాపురంలో సుమారు 2,500 మంది ప్రజలు ఉన్నారు. 500 గృహాలు, 643 కుటుంబాలు ఉన్నాయి. గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు ప్రవాహం లేకపోవడంతో దోమలు అధికంగా ఉంటున్నాయని ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోతున్నారు. వర్షాలకు నీరు ఇళ్లల్లోకి చేరుతుందని తెలిపారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

గ్రామంలో 60 వేలు, 40 వేల లీటర్లు సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. అవి నిర్మించి అనేక సంవత్సరాలు కావడంతో ఒకటి శిథిలావస్థలో ఉంది. ట్యాంక్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి. దీంతో ప్రస్తుతం గ్రామంలో ఒక ట్యాంకు ద్వారానే నీరు అందిస్తున్నప్పటికీ అది గ్రామానికి సరిపోవడం లేదు. శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఆనుకునే అంగన్‌వాడీ స్కూలు ఉంది.



అధ్వానంగా ఉన్న రహదారి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సంపూర్ణ నిర్మూలన దిశగా జిల్లాస్థాయి టాస్కోర్స్ కమిటీ పని చేయాలన్నారు. కమిటీ సభ్యులు ముమ్మర తనిఖీలను నిర్వహించి వివిధ సంస్థల్లో, ప్రదేశాల్లో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులు ఎక్కువగా డాబా హోటల్స్ బార్ అండ్ రెస్టారెంట్లు, ఇటుక బట్టీల్లో పనిచేస్తుంటారని అటువంటి ప్రదేశాలను నిరంతరం కమిటీ సభ్యులు తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇళ్లల్లో పనిచేసే బాల కార్మికులు, ప్రధాన రహదారుల కూడలి ప్రాంతాల్లో, సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేసే బాలలను గుర్తించడం, బాల కార్మికల పని నుంచి విడుదల చేయించి జువైనల్ హోమ్ తదితర పునరావాస కేంద్రాల్లో చేర్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికుల సమాచారాన్ని తెలియజేసేందుకు చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారాన్ని అందించాలన్నారు. బాల కార్మికులు ఎక్కడైనా పని చేస్తుంటే సహాయ కార్మిక అధికారులు 9492555064, 9492555065, 9492555066, 9492555067 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, జెసి జి.నరసింహులు, జిల్లా లేబర్ ఆఫీసర్ బిఎస్ఎమ్.వలి, టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి -గోకవరం

ప్రజలకు మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్‌పి డి.నరసింహ కిషోర్ అన్నారు. బుధవారం గోకవరం పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సమావేశాలు ఏర్పాటు చేసి గంజాయి వాడకంపై ప్రజల అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతి జంక్షన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన భూములు ఉంటే వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఆ భూములు రానున్న రోజుల్లో ఉపయోగ పడతాయని ఎస్ఐ పవన్ కుమార్‌కు సూచించారు. శాంతి భద్రతల గురించి పవన్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గోకవరం డ్రైవర్స్ కాలనీ వద్ద ఉన్న అవుట్ పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్‌పి శ్రీనివాసులు, కోరుకొండ సిఐ నాగ మురళి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



పోలీసు ఔట్ పోస్టును పరిశీలిస్తున్న ఎస్‌పి

సీతానగరంలో డాక్ చౌపల్ అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం సచివాలయంలో పోస్టల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం డాక్ చౌపల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి 100 రోజుల్లో డిపార్టెమెంట్ ఆఫ్ పోస్ట్ ద్వారా కనీసం ఐదువేల గ్రామాల్లో ఈ డాక్ చౌపల్ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశ్యం పోస్టల్ సేవలు ప్రతి గడపకూ చేరాలి అనే ఉద్దేశంతో రకరకాల స్కీములను ప్రజలకు వివరించారు. అంతే కాక పోస్టల్ పథకంలో సభ్యులు అయ్యేటట్టు చూసి వారి ఆర్థిక భద్రత పెంచాలని పోస్టాఫీసు సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్‌సి హెచ్‌వి.రాజేష్, సబ్ మాస్టర్ విజయకుమార్, సీతానగరం సబ్ పోస్ట్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

ఉచితంగా పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు దాతల సాయంతో బుధవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో తాడిశెట్టి కనక లక్ష్మి నారాయణ ఆర్థిక సహాయంతో ఈ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థలు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాలు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పూరి శ్రీనివాస్, రెడ్డి రమణ, కాటూరి యేసు, స్థానిక ఎఎన్ఎం రెడ్డి శోభారాణి పాల్గొన్నారు.

పోసి కుమార్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కాపు జెఏసి చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ద్వారా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎపి కాపు జెఏసి జిల్లా చైర్మన్ ముత్యాల పోసి కుమార్‌ను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాల పోసికుమార్ మాట్లాడుతూ కాపుల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తాననితెలిపారు. ఈ కార్యక్రమంలో జెటి.రామారావు పాల్గొన్నారు.

వైద్య కళాశాల విషయంలో అవినీతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, తదితర అంశాల్లో అవినీతి జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సెంట్రల్ జైలు రోడ్డులోనిప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం ఆయన కూటమి నాయకులు, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ, ప్రొఫెసర్లు ఇలా 650 మంది సిబ్బంది కావాల్సి ఉండగా 338 సిబ్బంది మంది మాత్రమే ఉన్నారని ఇంకా 314 ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. కళాశాలలో మౌలిక వసతులు లేవన్నారు. శాశ్వత భవనాలు, నిర్మాణం చాలా జాప్యంగా జరుగుతోందని, చాలా లోటుపాట్లు ఉన్నాయన్నారు. వైసిపి హయాంలో మెడికల్ కళాశాల పేరుతో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. మన పక్క రాష్ట్రం తెలంగాణలో వైద్య కళాశాల నిర్మాణం కేవలం రూ.150 కోట్లతో చేపడితే మన రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం మాత్రం రూ.450 కోట్లతో చేపట్టి అవినీతికి పాల్పడిందన్నారు. సౌకర్యాలు లేక విద్యార్థులు సతమతం అవుతున్నారని, ల్యాబ్స్, మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సులు ఉన్నా వాటిని నడపడానికి డ్రైవర్లు లేరన్నారు. కాంట్రాక్టర్ ఇంకా పూర్తి స్థాయిలో పనులు చెయ్యలేదని, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య కళాశాలకు సంబంధించి నెలకొన్న సమస్యల గురించి, సదుపాయల కల్పన కోసం ఆరోగ్యశాఖ మంత్రికి ప్రతిపాదన పెట్టామన్నారు. వైద్య కళాశాల విషయంలో జరిగిన అవినీతి తదితర అంశాలను ముఖ్యమంత్రి దష్టిలో పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు మరుకుర్తి రవి యాదవ్, దాస్యం ప్రసాద్, చింతపల్లి నాని, సలాది ఆనంద్, చాపల చిన్నరాజు, వంజరపు శంకర్, కానేటి ప్రభు, కానేటి కృపామణి, ఆడారి లక్ష్మీ నారాయణ, వానపల్లి శ్రీనివాస్, బాషా పాల్గొన్నారు.



వైద్య కళాశాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వాసు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

కొత్త న్యాయ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

కొత్త న్యాయ చట్టాలపై చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ పి.నాగరాజు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ క్రైమ్, సైబర్ క్రైమ్ గురించి, మహిళలపై నేరాలు గురించి వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వీర్రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడి ఎస్ఐగా రామకృష్ణ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఎస్క్మిగా టి.రామకృష్ణ బుధవారం ఉద్యోగ బాధ్యత స్వీకరించారు. ఎన్నికల ముందు సీతానగరం ఎస్క్మిగా విధులు నిర్వహించిన రామకృష్ణ ఇటీవల బదిలీల్లో భాగంగా తాళ్లపూడి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్ఐను సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

రాజ్యాంగ ప్రవేశికపై పోటీ పరీక్షలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల కోసం భారత రాజ్యంగా ప్రవేశిక మీద బుధవారం దేవరపల్లి బాలోత్సవం తరపున నిర్వహించిన పోటీ పరీక్షల్లో 40 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి అంజుశ్రీ, ద్వితీయ బహుమతి దీపిక, తృతీయ బహుమతి సౌజన్య సాధించారు. హెచ్‌ఎం బ్రహ్మానందం, బాలోత్సం కమిటీ తరపున ఉండవల్లి కృష్ణారావు, చల్లా సూర్యచంద్ర రావు, ముద్రగడ సురేష్, ఎన్.రామారావు, పి.వెంకటరత్నం పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో ఇటీవల అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాన్ని జనసేన పార్టీ గోపాలపురం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు బుధవారం పరామర్శించారు. వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాట్నం గణేష్, బల్లా రాము, నూతల కరుణాకర్, పుట్టా జయలక్ష్మి, సూరిబాబు, స్వామి, అయ్యప్ప, ఉన్నమట్ల రాజు, కె.సత్యనారాయణ, జి.శ్రీను పాల్గొన్నారు.

వృక్షాల పునరుజ్జీవం కోసం రోటరీ కృషి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కుమారదేవంలోని 150 ఏళ్ల పైగా వయస్సు ఉన్న వృక్షాన్ని పునరుజ్జీవం చేసేందుకు రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం రోటరీ క్లబ్ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వృక్షాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమంలో పురాతన వక్ష సంపదను పునరుజ్జీవం చేసేందుకు చేస్తున్న కషితో తొలగించిన వక్షాలను సంరక్షించి తిరిగి యథావిధిగా వాటినీ నాటడం, సంరక్షించి వక్ష సంపదకు నష్టం వాటిల్లకుండా రోటరీ క్లబ్, సభ్యులు చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. సినిమా చెట్టుగా 150 ఏళ్ల వయస్సు కలిగిన వక్షం పడిపోవడంతో తిరిగి అక్కడే పునరుజ్జీవనం కోసం రోటరీ క్లబ్ ఐకాన్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తీగెల రాజా మాట్లాడారు. వక్ష సంపదను భావితరాలకు అందించే క్రమంలో భవిష్యత్తులో కనీసం నెలకు రెండు చెట్లను తీసుకువచ్చి ఏదైనా ఒక సురక్షిత ప్రాంతంలో పాతడానికి ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా అటవీ అధికారి బి.నాగరాజు, సెక్రెటరీ అను కుమార్ పాల్గొన్నారు.

సబ్జెక్ట్‌పై శ్రద్ధ ఉంటే ఉద్యోగం సాధ్యం

ప్రజాశక్తి-రాజానగరం

మనం ఎంచుకున్న సబ్జెక్టులో పట్టు సాధిస్తే బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం అసాధ్యం కాదని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం, చైతన్య సంస్థల చైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు అన్నారు. జిజియు, గైట్ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో బుధవారం ఆయ పాల్గొన్నారు. చైతన్య రాజు, శశికరణ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైతన్య రాజు మాట్లాడుతూ పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చే విధంగా నిరంతరం కృషి చేయాలని యువ ఇంజనీర్లకు సూచించారు. కష్టపడి అంకితభావంతో పని చేసిన వారికి విజయాలు సాధించడం కష్టం కాదన్నారు. జిజియు, గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలూ బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని కోరారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికరణ్ వర్మ మాట్లాడుతూ జిజియులో క్రెడిట్ బేస్డ్ ఛాయిస్ సిస్టం అమలు అమలు చేయనున్నామని చెప్పారు. దీంతో విద్యార్థులు కలుగు ప్రయోజనాలను ఆయన వివరించారు. ఏ బ్రాంచ్‌తో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించినా ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. జిజియులో అన్ని వనరులను గైట్ ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం వినియోగించుకోవచ్చని శశికిరణ్ వర్మ చెప్పారు. డాక్టర్ యు.చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకుని ఉన్నత స్థానాలకు యువ ఇంజనీర్లు చేరుకోవాలని కోరారు. విద్యార్థులు నేర్చుకోవడమే తమ గమ్యంగా, విజ్ఞాన ధ్యేయంగా ఉండాలని చెప్పారు. దీనిలో కళాశాల ఇడి కె.లక్ష్మి, శశివర్మ, జిజియు రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్.శర్మ, గైట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, జిజియు డీన్‌లు డాక్టర్ బి.శ్రీనివాసరాజా, డాక్టర్ ఎన్.లీలావతి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవిఎస్.బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కొవ్వూరు రూరల్ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక వేములూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ.ఆదిలక్ష్మి, ఎఎన్ఎం రాజ్యలత, విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.

చాగల్లులో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.అనిత చంద్రకళ, రాణి తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** సర్పంచ్ కరుటూరి నరేంద్ర బాబు, తాడిపర్రులో నిర్వహించిన సీమంతం, అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేలివెన్నులో డాక్టర్ సృజన, డాక్టర్ ఇర్ఫాన్, అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ పాల్గొన్నారు. వాకలపూడి వీర వెంకట సత్యనారాయణ, అక్కిన గోపాలకృష్ణ, దుర్గాప్రసాద్, జవ్వాది వినయ్, కత్తుల ప్రకాష్, హెచ్‌ఎం కోటిపల్లి సరోజిని, సుభాషిణి, భాగ్యలక్ష్మి, సరోజిని, ఎంఎల్‌హెచ్‌పి ప్రశాంతి పాల్గొన్నారు. **కడియం** మండల పరిషత్ కార్యాలయంలో ఎసిడిపిఒ కనకవల్లి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న, ఎంపిడిఒ రాజ్ మనోజ్, ఎపిఎం అప్పలకొండ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యశ్రీ, అంగన్‌వాడీలు, తల్లులు పాల్గొన్నారు.



కడియంలో..



కొవ్వూరు రూరల్‌లో..

పనికి ఆహార పథకంలోకి చేనేత

ప్రజాశక్తి-కడియం

చేనేత రంగాన్ని పనికి ఆహార పథకంలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్టు రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. బుధవారం మండలంలోని పొట్టిలంకలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. పనికి ఆహార పథకంలో చేనేతను చేర్చడం ద్వారా నేతన్నలకు కొంత వెసులుబాటు లభిస్తుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత కార్మికులకు అదునాతనమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం టిడిపి వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ సమకూర్చిన చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కలిదిండి విశాలాక్షి, టిడిపి నాయకులు వెలుగుబంటి నాని, మార్గాని సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆవ చానెల్, కాలువల పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలోని కాలువలలో నీరు అంతరాయం లేకుండా పారేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆవ ఛానల్, అనుబంధ కాలువలను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున కాలువల్లో సిల్ట్ పేరుకు పోతున్నందున వెంటనే సిల్ట్‌ను తీసివేయాలని, ఆవ ఛానెల్‌లో కొన్ని చోట్ల గోడలు దెబ్బ తిన్నట్టు గుర్తించామని వాటికి వెంటనే తగిన మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇఇ శేషగిరిరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రకాశరావు, అసిస్టెంట్ ఇంజనీరు శ్రీధర్ పాల్గొన్నారు.

పిఠాపురం పెత్తనం 'పెండెం' కేనా...?

- వైసిపికి రాజీనామా చేసిన దొరబాబు
- జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం
- వర్మకు చెక్ పెట్టేందుకు జెఎస్పి వ్యూహం?

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక్కడ రాజకీయ సమీకరణాలు జోరుగా మారుతున్నాయి. తాజాగా వైసిపి పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు వైసిపికి రాజీనామా చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం కూటమితో కలిసి పనిచేస్తానని ప్రకటించారు. త్వరలోనే ఆయన జనసేన పార్టీ కండువా కప్పుకోనున్నారు. నియోజకవర్గ సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర వైసిపి నాయకులను తన వెంట తీసుకుని వెళ్లి జనసేనలో చేరనున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని, పిఠాపురం ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ సమన్వయం చేసుకుంటానని చెప్పారు. మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు త్వరలో తన అభిప్రాయం తెలియజేస్తానని కూడా వెల్లడించారు. ప్రజలు నియోజకవర్గ అభివృద్ధిని కోరుకుంటున్నందునే తాను పార్టీకి రాజీనామా చేసి కూటమి వైపు చూస్తున్నానని దొరబాబు స్పష్టం చేశారు. అంతే తప్ప రాజకీయం చేయడం, నియోజకవర్గంలో పెత్తనం చేయడం కోసం పార్టీ మారడం లేదని తెలిపారు.

పార్టీ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం

వైసిపికి రాజీనామా చేసిన పెండెం జనసేనలో చేరడం దాదాపుగా ఖాయం అయినట్లు ఆయన అనుచరులు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ముహూర్తం కూడా ఫిక్స్ చేసే అవకాశం ఉందని, భారీగా వైసిపి శ్రేణులను సమీకరించి పవన్ సమక్షంలోనే కండువా కప్పుకుంటారని చెబుతున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టలేకపోతున్నారనే అసంతృప్తి జనసేనానిలో ఉంది. ఈ నేపథ్యంలోనే అనపర్తి నియోజకవర్గంకు చెందిన జనసేన సీనియర్ నాయకుడు మర్రెడ్డి శ్రీనివాస్‌ను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. అయితే స్థానికంగా జనసేనను పూర్తిస్థాయిలో నడిపించగల తగిన నాయకత్వం లేదనే వాదన ఉంది. నాయకులు ఎక్కువ మందే ఉన్నప్పటికీ వర్గ పోరుతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులు ఉన్నాయి. అందు వలనే ఎన్నికలకు 8 నెలల ముందు స్థానిక నాయకత్వాన్ని కాదని ప్రస్తుత కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్‌ను పవన్ కళ్యాణ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. అయితే అనూహ్యంగా పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేసి గెలుపొందారు. దీంతో ప్రస్తుతం ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న మర్రెడ్డి శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను అనుకున్న స్థాయిలో సమన్వయం చేయలేకపోతున్నారనే విమర్శలు సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నారనే అనుమానాలు అధిష్టానం కూడా వ్యక్తం చేస్తుంది. ఇటీవల ఎంఎల్‌సిగా ఎంపికైన పి.హరిప్రసాద్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించాలనుకున్నా స్థానికంగా అతనికి అంతగా పట్టులేదు. పైగా పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల్లో ఆయన కీలకంగా ఉన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో హరిప్రసాద్ పిఠాపురంకు తగిన సమయం కేటాయించే అవకాశం లేదు. మరో వైపు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబుకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం జరిగినా కుటుంబ పెత్తనం అనే విమర్శలు వెల్లువెత్తే అవకాశం ఉంటుందని పవన్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 20 ఏళ్ల పైబడి సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉండడంతోపాటు, రెండు సార్లు పిఠాపురం ఎంఎల్ఎగా పనిచేసిన దొరబాబును పార్టీలోకి చేర్చుకుని ఆయనకు ఇన్‌ఛార్జ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు ఇక్కడ టిడిపి ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ జనసేన పార్టీకి తలనొప్పిగా మారారు. ఇరు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు మారిపోయాయి. ఎటువంటి ప్రోటోకాల్ లేకుండానే వర్మ ప్రభుత్వ కార్యకలాపాల్లో తల దూర్చుతున్నారని జనసేన శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వర్మకు చెక్ పెట్టేందుకు అధిష్టానం పెండెంకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.



పిఠాపురంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు

దొరబాబు వస్తే లుకలుకలు తప్పవా..!

మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు జనసేన పార్టీలోకి చేరితే పాత, కొత్త జనసేన నేతలు మధ్య సమన్వయం తలెత్తే ప్రమాదం లేకపోలేదని విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పాత, కొత్త నేతలు అంతా కలిసి ముందుకు సాగాలని పవన్ కళ్యాణ్ పిలుపునిస్తున్నారు. అయితే ఇది నియోజవర్గంలో ఏమేరకు ఫలిస్తుందనేది అనుమానంగా కనిపిస్తోంది. ఇప్పుడు దొరబాబు చేరి ఒకవేళ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు గనుక చేపడితే ఒక వైపు టిడిపితోనూ, రెండోవైపు ఆరంభం నుంచి ఉన్న జనసేన శ్రేణులను సమన్వయం చేసుకుని వెళ్లడం కత్తి మీద సాములా కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ ఆశలు, ఆశయాలకు తగ్గట్టుగా ఇక్కడ పని చేయాలంటే రెండు శిబిరాలు ఏ మేరకు సహకరిస్తాయి, వారిని కలుపుకుని ఏ విధంగా ముందుకు సాగుతారనేది ప్రశ్నార్థకంగా ఉంది. మొన్నటి వరకు ఎంఎల్ఎగా ఉన్న దొరబాబుపై నియోజకవర్గ వ్యాప్తంగా వర్గ సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు సొంత వర్గంతోపాటు అతని వ్యక్తిగతంగా వ్యతిరేకించే వర్గం కూడా తయారయింది. ఈ నేపథ్యంలో పిఠాపురంలో రాజకీయాలను జనసేన ఏ విధంగా ప్రభావితం చేసే అవకాశం ఉంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

నేరాలు ఘోరాలు

పెళ్లికి నిరాకరించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన వ్యక్తిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు. బుధవారం ఈ కేసు వివరాలను ఆయన వెల్లడించారు. కమిని పంచాయితీ పరిధిలోని వలసల తిప్ప గ్రామానికి చెందిన వివాహిత భర్త నుంచి విడిపోయి పుట్టింటిలో ఉంటుంది. అదే గ్రామానికి చెందిన ఎలిపే రామకృష్ణ గత కొంతకాలంగా ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటాను అంటూ మాయ మాటలు చెప్పి వెంట పడ్డాడు. గత మే నెలలో తన ఇంటి డాబాపై ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఈ విషయం తల్లితండ్రులకు చెపితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో ఆమె ఈ విషయం ఎవరికీ చెప్పకుండా దాచి పెట్టింది. అయితే ఇటీవల అనారోగ్యంగా ఉండటంతో తల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆమె గర్భిణి అని వైద్యులు నిర్ధారించారు. దీంతో అతడిని పెళ్లి చేసుకోమని పెద్దల్లో పంచాయతీ నిర్వహించగా రామకృష్ణ పెళ్లికి నిరాకరించాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు సిఐ ఎం.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం..

ప్రజాశక్తి - మామిడి కుదురు

పాశర్లపూడిలో రేషన్ బియ్యంను కొనుగోలు చేసి రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు బుధవారం సివిల్ సప్లై అధికారులు రెండు ప్రదేశాల్లో తనిఖీలు చేసి 4529 కేజీల రేషన్ బియ్యం నిల్వలను గుర్తించారు. తోట సుబ్బారావు కాంప్లెక్స్లో 1850 కేజీలు చౌక బియ్యం గుర్తించి కాంప్లెక్స్ యజమాని తోట సుబ్బారావు తోపాటు బియ్యం నిల్వ ఉంచిన బొరుసు మురళీకృష్ణలపై కేసు నమోదు చేశారు. రామా ట్రేడర్స్ నందు 14 బస్తాలలో 2679 కేజీల రేషన్ బియ్యం గుర్తించి యజమాని తోట భవననారాయణపై కేసు నమోదు చేశామని రీజనల్ విజిలెన్స్ ఎస్పి కెఎస్‌వివి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ టి.జగన్నాథ రెడ్డి, వ్యవసాయాధికారి జయ భార్గవమహేష్, స్థానిక సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

60 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి శివారు ఏలేరు కాలువ వద్ద ఆటోలో తరలిస్తున్న 60 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఆటోలో గంజాయిని తరలిస్తుండగా ఏలేరు కాలువ వద్ద కాపు కాసి ఆటోను తనిఖీ చేయగా దానిలో 60 కేజీల గంజాయిని గుర్తించామని తెలిపారు. గిడజం గ్రామానికి చెందిన తుంపాల సూర్యప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

వ్యాన్ టైరు గాలి తగ్గడంతో డ్రైవర్ టైర్ తీస్తుండగా అటుగా వస్తున్న లారీ వేగంగా ఢీ కొనడంతో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై రాజానగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐషర్ వ్యాన్ టైర్ గాలి తగ్గడంతో జాతీయ రహదారి కొంతమూరు గామన్ ఇండియా బ్రిడ్జి సమీపంలో వ్యాన్ ఆపి డ్రైవర్ ఈడే శివ శంకర్ (38) టైర్ విప్పాడు. ఈలోగా వైజాగ్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న లారీ వేగంగా వచ్చి ఆగి ఉన్న వ్యాన్ ఢీ కొట్టాడు. దీంతో డ్రైవర్ శివశంకర్‌ను ఈడ్చుకుంటూ రహదారి డివైడర్ దాటి అటువైపు వెళ్ళింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నూజివీడు సమీపంలో శోభనా పురానికి చెందిన వాడు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై ఎస్ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కార్లు ఢీకొని ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

రెండు కార్లు ఢీకొని ఆరుగురు గాయపడిన సంఘటన గోపాలపురం శివారులో బుధవారం సాయంత్రం నేషనల్ హైవేలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంకు చెందిన చిన్నాబత్తుల సురేష్ కుమార్ అతని భార్య, కుమారుడు, డ్రైవర్‌తో కలిసి అమలాపురం నుంచి కొయ్యలగూడెం వెళుతున్నారు. గోపాలపురంలో మరో కారులో ఒక యువకుడు మరొక ఇద్దరితో వస్తుండగా రెండు కార్లు గోపాలపురం శివారులో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను గోపాలపురం సిహెచ్‌సికి తరలించారు.

యానాం వార్తలు



గవర్నర్‌కు పూలగుచ్ఛాన్ని అందిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్

నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నూతనంగా నియమితులైన కునియల్ కైలాసనాథన్‌ను బుధవారం రాజ్ నివాస్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి కృష్ణకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రంగస్వామి, ఇతర మంత్రులు, ఎంఎల్ఎలు ఆయనను కలిసి సత్కరించారు. స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యా రుణాలు మంజూరు చేయాలి..

ప్రజాశక్తి - యానాం

ఆదిద్రావిడ శాఖ ద్వారా గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న విద్యారుణాలు తక్షణమే మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. యానాం ప్రాంతానికి చెందిన పలువురు ఎస్‌సి విద్యార్థులు విద్యారుణాలకు దరఖాస్తు చేశారు. అయితే విద్యా సంవత్సరం గడిచినా ఆయా రుణాలు మంజూరు కాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆయా రుణాలకు సంబంధించి రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉందన్నారు. అయితే గత ఏడాది దరఖాస్తు చేసిన రుణాలు నేటికీ మంజూరు కాలేదన్నారు. రుణాలు మంజూరుపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక దుర్గామల్లేశ్వర ఆలయంలో ఈ నెల 16న శ్రావణ శుక్రవారం సందర్భంగా 2024 మంది ముత్తయిదువులతో వరలక్ష్మీ వ్రత పూజలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకురాలు కనక విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా తమ ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 16వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఆలయంలో పండితులు అల్లక్కి రామం శాస్త్రి పర్యవేక్షణలో 2024 మంది ముత్తయిదువులతో ప్రత్యేక పూజలు చేపడతామని తెలిపారు. అలాగే 316 మంది ముత్తయిదువులకు డ్రా పద్ధతిన చీరలు అందించనున్నట్లు చెప్పారు. ఈ వరలక్ష్మి వ్రత పూజల్లో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిర్దేశించిన ధరలకే సరుకుల విక్రయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే సరుకులను విక్రయించాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ మోహన్, డిసిపిసి మెంబర్ బి.సూర్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక రిలయన్స్ స్మార్ట్ పాయింట్ సూపర్ మార్కెట్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ ధరలకు ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకులు ఫైన్ సోనామసూరి, బిపిటి స్టీమ్ బియ్యం, పచ్చి ఫైన్ సోనామసూరి, దేశవాళీ రకం కందిపప్పును ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలన్నారు. అవసరమైన స్టాకు నిల్వ ఉండేలా చూడాలన్నారు. ధరల పట్టిక కొనుగోలుదారులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఈ ధరలు మూడు వారాల వ్యవధిలో రెండుసార్లు ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు.

అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా

ప్రజాశక్తి - కాకినాడ

అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘాను పెట్టినట్లు ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ తెలిపారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో డివిజన్ స్థాయి పిసి, పిఎన్‌డిటి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతోపాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన మొత్తం 111 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 11 ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెల నుంచి జూలై నెల వరకు 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 106 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇన్‌ఛార్జ్ డిఐఒ డా.ఆర్.శ్రీనువాస నాయక్, రేడియాలజిస్టు జిజిహెచ్, డాక్టర్ న్యూరిష బేగం, కాకినాడ, పెద్దాపురం, తాళ్ళరేవు సిడిపిఒలు జి.ఉష, ఎ.జ్యోతి, డి.సుజాత, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ ఇట్ల కిషోర్

లబ్ధిదారులకు అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో బిఎల్‌సి హౌసింగ్ ప్రాజెక్టులో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు మెప్మా ఆర్‌పిలు లబ్ధిదారులకు అవగాహన పెంచాలని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక మెప్మా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బేస్‌మెంట్ వరకూ పనులు జరిగేందుకు ఎస్‌హెచ్‌జి, ఎస్-ఎల్ఎఫ్, టిఎల్ఎఫ్‌ల నుంచి ఇప్పటివరకు 636 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ 35 వేలు చొప్పున రుణ సదుపాయం అందజేశామన్నారు. మిగిలిన 1200 మంది లబ్ధిదారులకు అవగాహన పెంచాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ ఇఇ గుప్తా మాట్లాడుతూ 2025 ఏప్రిల్ వరకూ ఈ పథకం ఉందని, కావున పనులు వేగవంతం చేసేందుకు లబ్ధిదారులకు అవగాహనను పెంపుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎఇ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ఎఇ ప్రసాద్, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, మెప్మా సిఒలు శ్రీదేవి, ఉమాపార్వతి పాల్గొన్నారు.

ఘనంగా మరిడమ్మ సంబరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలో మరిడమ్మ సంబరం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సంబరంలో ప్రదర్శించిన గరగలు, కాళికా నృత్యాలు, సాము గారిడీలు, జానపద కళారూపాలు, విద్యుత్ దీపాలంకరణ మధ్య ఏర్పాటు చేసిన పురాణ పాత్రల బండ్ల వేశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంగారమ్మ గుడి వీధి కమిటీ సభ్యులు సంబరాన్ని పర్యవేక్షించారు.

విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - తాళ్లరేవు


ఈనెల 9న ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మండలంలో 33/11 కెవి. తాళ్లరేవు సబ్ స్టేషన్, చొల్లంగి సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కెవి. పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గాడిమొగ, బైరవపాలెం, పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు, చొల్లంగి, చొల్లంగిపేట, జి . వేమవరం, కొత్తూరు, రామన్నపాలెం, పటవవల, సొంతమూల గ్రామంలకు విద్యుత్ సరఫరా కు అంతరాయము కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్. ఉదయభాస్కర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

గ్రీన్ కార్డు పోయినది

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, మంగయ్యమ్మరావు పేట కాపురస్తులైన వాకడ ఉషారాణి W/o. వీర రాఘవులు ది. 2-8-2024న పిఠాపురం మా ఇంటి దగ్గర నుండి మాదాపురం రోడ్లో ఉన్న SBI బ్యాంకుకు వెళుతుండగా మార్గం మధ్యలో నా యొక్క గ్రీన్ కార్డ్ పడిపోయినది. నాయొక్క గ్రీన్ కార్డ్ నెంబర్ **USCIS# 219-646-956** నెంబరు గల కార్డ్ పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

వాకడ ఉషారాణి
W/o. వీర రాఘవులు, మంగయ్యమ్మరావుపేట
పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్ నెం.7416086696

ప్రకటన





కీ॥శే॥లు శ్రీమతి **తిరుకోటి జానికమ్మ**
W/o. తాతయ్య మరియు
కీ॥శే॥లు శ్రీ **తిరుకోటి తాతయ్య** S/o. గంగయ్య

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, తుమ్మలపల్లి గ్రామ కాపురస్తులు తిరుకోటి గంగాప్రసాద్, S/o. తాతయ్య గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

మా అమ్మ **తిరుకోటి జానికమ్మ**, W/o.తాతయ్య గారు ది. 10-12-1998న తుమ్మలపల్లి గ్రామం నందు గల సొంత ఇంటి వద్ద మరణించారు మరియు మా నాన్న **శ్రీ తిరుకోటి తాతయ్య** S/o. గంగయ్య గారు ది. 21-12-2002న తుమ్మలపల్లి గ్రామం నందు గల సొంత ఇంటి వద్ద మరణించారు. వీరి మరణం గ్రామపంచాయతీలో నమోదు కాలేదు. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **తిరుకోటి గంగాప్రసాద్**
S/o. తాతయ్య, ఇంటి నెంబర్: 13-27,
మర్రి చెరువు, తుమ్మలపల్లి,
అల్లవరం మండలం, సెల్: 98484 52871

చెక్కులు పోయినవి

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కొండయ్యపాలెం, మహాత్మావీధి, డో.నెం.1-1ఎ-27/2రు కాపురస్తుడు పులుగు (లేటు) కనకరత్నంగారి కుమారుడు **పులుగు వెంకటకృష్ణారెడ్డి** గారు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు కాకినాడ మెయిన్‌రోడ్డులో గల SBI మెయిన్ బ్రాంచ్, సూర్యారావుపేట, బ్రాంచ్‌కు సంబంధించిన రెండు (2) చెక్కులు నెం. **999529** మరియు **999530** గల చెక్కులు ది.01-08-2024వ తేదీన నా క్లయింటు ఇంటి నుండి బ్యాంకు పని నిమిత్తం మిలటరీ రోడ్డు, భానుగుడి సెంటర్ దగ్గరకు వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు చెక్కులు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు గాని, నా క్లయింటుకు గాని తెలియ జేయగలరు. అట్లు కాకుండా ఈ నెంబరు గల చెక్కులను ఎవయిరైనా ఉపయోగించిన యెడల చెల్లనేరవు అని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

డి.రామరావు
అడ్వకేటు, డో.నెం.1-177/1, తిమ్మాపురం
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ
సెల్: 9912619911

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
EP No.462 of 2021 In AC No: 118 of 2014

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy, Amalapuram** ...D.Hr.
Vs
Guthula Bharat Kumar & another..J.Drs
1st JDr: Guthula Bharat Kumar, S/o. Tatabbai, D.No.2-4-9, Market Street, Amalapuram-533201.

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **08-08-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.K.S.Bhaskara Sastri,
Amalapuram Dt.07-08-2024 Advocate, Amalapuram Cell: 81215 50987

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.704 of 2022 In AC No: 1064 of 2021

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...D.Hr.
Vs
Padmaja Upper Primary School & other ...J.Drs
3rd JDr: Tiramsetty Suryanarayana S/o. Manthrala Swamy, D.No.12-1-5/1, Padminipeta, RDO Office Road, Amalapuram

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands posted to **22-08-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.K.S.Bhaskara Sastri,
Amalapuram Dt.07-08-2024 Advocate, Amalapuram Cell: 81215 50987

PUBLICATION
IN THE HIGH COURT OF JUDICATRE OF ANDHRA PRADESH AT AMARAVATHI
C.R.P.No. 969 OF 2024

Between:
Bandaru Venkata Rangarao @ Ranga Babu, S\o Lakshmana rao, Business, 41 years, R\o. 51-9-34, Gudimetla vari street, Jagannaickpur, Kakinada
...Petitioner/ Plaintiff
AND
1. Bandaru Vera Venkata Satyanaryana Rao, S\o Lakshmana rao, Business, 46 years, R\o.59-1-34, Gudimetla vari street, Jagannaickpur, Kakinada.
2. Kalluri Sarveswara Rao, S\o Kondalarao, Business , 52 years, R\o:51-2-43,Narasimha road, Vishnalayam veedi,Jagannaickpur, Kakinada
...Respondent/ Defendant

Please take notice that the above C.R.P was filed against the orders dated. 12-03-2024 in I.A. No. 1146/2023 in O.S. No. 89/2013 on the file of IV Addl. District Judge: Kaninada. The respondent Nos. 1 in the above C.R.P i.e. Bandaru Vera Venkata satyanaryana Rao, S\o Lakshmana rao described above is evading to receive the notices and as such the Hon'ble High Court ordered the summons through substitute service by making publication in Prajasakthi local daily news paper, kakinada edition, East Godavari District, on or before 13-08-2024 and posted the matter **to 13-08-2024.** The respondent No. 1 Bandaru Vera Venkata satyanaryana Rao, S\o Lakshmana rao is required to attend the Hon'ble Court on or before next date of hearing either personally or through her counsel and file her objections if any, failing which the matter will be decided ex-parte.

C.PANINI SOMAYAJI
Advocate for Petitioner
#5-11-13/1, Harihara Nilayam
2/10, Brodipeta, Guntur, A.P. 522002
Date: 06-08-2024

రత్నగిరీశా సత్యదేవా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

ప్రముఖ కవి ర్యాలి ప్రసాద్ అన్నవరం సత్యదేవునిపై రచించిన రత్నగిరీశా సత్యదేవా వచన శతక పుస్తకాన్ని ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం పర్వత శ్రేణుల మీద 130 ఏళ్ల క్రితం వెలసిన సత్యానారాయణ స్వామి మహిమాన్వితుడని, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా అలరారుతున్న ఈ ఆలయ మూలవిరాట్టును గురించి ర్యాలి ప్రసాద్ రచించిన ఈ వచన శతకం భక్తి భావంతో నిండినదని పేర్కొన్నారు. కవి ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ వచనముల ప్రక్రియ ద్వారా రచించిన ఈ శతకం సామాన్య పాఠకులు కూడా చదువుకోవచ్చని అన్నారు. నల్లమిల్లి శేషారెడ్డికి ఒక టి.వి ఛానల్ వారు వివిధ రంగాల్లో సేవలందించిన వారికిచ్చే ప్రతిష్ఠాత్మక బిజినెస్ లీడర్ 2024 - అవార్డు ప్రకటించిన సందర్భంగా ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడిశెట్టి భాస్కరరెడ్డి, కర్రి వెంకటేష్, కష్ణమోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నల్లిమిల్లి శేషారెడ్డి

దూబగుంట రోశమ్మ 8వ వర్ధంతి

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని భోగా పురంలో బుధవారం సారా వ్యతిరేక ఉద్యమ నాయకురాలు ధూబగుంట రోశమ్మ 8వ వర్ధంతి సభను నిర్వహిం చారు. తొలుత ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సదర్భంగా మద్యపాన వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు వేమగిరి తలుపులయ్య మాట్లాడుతూ యువత ఎక్కువగా మద్యం మాదక ద్రవ్యాలు సేవిస్తూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టు న్నారన్నారు. మద్యం మాదకద్రవ్యాల వల్ల అనేక కుటుంబాలు రోడ్ల పడడంతో వాటికి వ్యతిరేఖంగా రోశమ్మ సాహసం, పోరాట స్ఫూర్తి వెల కట్టలేని దన్నారు. ఆమె స్ఫూర్తితో మద్యం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అంద రూ ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్య క్రమంలో సోంబాబు, అబ్బాయి, సూరి బాబు, క్రాంతి కుమార్, జానుబాబు, సురేష్, ఆనంద్, రాజు, పాల్గొన్నారు.



రోశమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.739 of 2023 In AC No: 1241 of 2021

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **K.V.Sekhar** ...D.Hr.
Vs
Geddam Raju & another ...J.Drs
2nd JDr: Geddam Vara Prasad, S/o. Bhimanna, D.No.1-127, 2nd Number canal Bund, Irusumanda, Malikipuram (M).

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands posted to **28-08-2024** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.K.S.Bhaskara Sastri,
Amalapuram Dt.07-08-2024 Advocate, Amalapuram Cell: 81215 50987

ప్రకటన
మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 24/2024 in O.S. No. 286/2021

Between:
చోడిశెట్టి ఆంజనేయులు, S/o. సీతారామయ్య, వయస్సు 32 సం॥లు, హిందువు, వ్యాపారం, డో.నెం. 1-68, వీరభద్రుని వీధి, జగన్నాయకులపాలెం, రామచంద్రపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం PJCJ. ***...D.Hr /వాది***
మరియు
కొప్పిరెడ్డి ఆదిత్య, S/o. నాగేశ్వరరావు, వయస్సు 30 సం॥లు, హిందువు, వ్యాపారం, డో.నెం. 7-58, రామాలయం వీధి, సోమేశ్వరం (V), రాయవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి JCJ, ***...J.Dr. /ప్రతివాది***

పై నెంబరు E.P. గ్రంథంలో JDr అయిన కొప్పిరెడ్డి ఆదిత్య గార్కి ఆర్డరు 21 రూలు 64 మరియు 66 C.P.C. ప్రకారం నోటీసులు అమలు జరుపు నిమిత్తం ఎన్నిసార్లు పంపించుచున్ననూ సదరు JDr తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నాడు. సదరు JDr పై నెంబరు E.P. గ్రంథంలో నోటీసులు అమలు జరుపు నిమిత్తం ది. 11-09-2024వ తేదీనకు వాయిదా వేసి వున్నారు. కాబట్టి సదరు JDr, శ్రీ కోర్టు వారు తెల్పిన వాయిదా **ది. 11-09-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని ఎట్టి ఆక్షేపణలు వున్ననూ తెలియజేసుకోవలెనన్నీ, లేనియెడల మీ పరోక్షం నందు తీర్పు నిర్ణయించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్
అనపర్తి అడ్వకేట్, రామచంద్రపురం
తేది:07-08-2024 సెల్: 9440886797

ఎస్‌సి వర్గీకరణ తీర్పుపై నిరసన

ప్రజాశక్తి-అయినవిల్లి

ఎస్‌సి వర్గీకరణ తీర్పుపై నిరసనగా, వర్గీకరణ పోరాటంలో నేలకొరిగిన స్వర్గీయ పివి.రావు, మాల మృత వీరులకు ఘన నివాళి అర్పించే 'మాల మత వీరుల సంస్మరణ సభ'కు విద్యార్థులు, యువకులు, సామాజికవాదులు, ఉద్యోగులు, న్యాయవాదులు, అంబేద్కరీయులు, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు పాల్గొనాలని మాల మహానాడు నాయకులు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ స్వర్గీయ పివి.రావు ఆశయ సాధనలో భాగంగా యువత 'మరో న్యాయ పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మండలం మాల మహానాడు ఆధ్వర్యంలో ముక్తేశ్వరం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. మాల మహానాడు నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, బొంతు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్నారులకు టీకాలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకు గర్భిణులకు, చిన్నారులకు టీకాలు అందజేస్తున్నట్లు అంగర పిహెచ్‌సి ఎంపిహెచ్‌ఇఒ జె.మల్లికార్జునుడు తెలిపారు. బుధవారం పిహెచ్‌సి పరిధిలోని కపిలేశ్వరపురం -2 విలేజ్ హెల్త్ క్లినిక్ లో భాగమైన దేవి సెంటర్ సమీపంలో అంగన్‌వాడీ కేంద్రం -4 లో జరిగిన వ్యాధి నిరోధక టీకాల సెషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.